# సైకించిత్కారోపేతి



కొపల్లి గౌరీశంకర్

పేరుకీ, వ్యక్తి జీవితానికీ, ఎక్కడో తప్ప, సాధారణంగా సామ్యం కుదరదు

అలాంటి వ్యక్తే లక్ష్మమ్మ ఆమె వృత్తి అడుక్కుతినటం లక్ష్మమ్మను తెలిసిన వారెవరూ ఆమెను అంత తొందరగా మరిచిపోలేరు

వంటచేతో పెట్టిన దిష్టి బొమ్మలా, ఉంటుంది లక్ష్మమ్మ పూచికపుల్లలాంటి దేహాన్ని కప్పేస్తూ ఆచ్ఛాదనగా నిల్చిన వో రంగు తెలియని వస్త్రం మట్టి కొట్టుకుపోయి ఆమె దేహపు రంగుతో పోటీ చేస్తూ, ఎడం కాలికీ అతుక్కుపోయిన వెండికడియం, ఆభరణాలు లేకపోయినా, వాటి గుర్తుగా చెవులకూ, ముక్కులకూ మిగిలిన చిల్లులు ఇదీ లక్ష్మమ్మ స్వరూపము కానీ ఆమెను మరిచి పోలేకుండా జేసేవి ఇవి కావు దాని క్కారణం వేరేవుంది

లక్ష్మమ్మ అడుక్కుతినటంలో ఓ వైవిధ్యం ఉంది ఆమె, మామూలు భిక్షగాళ్ళలా పైసా, రెండుపైసలూ అడగదు ఏకంగా పావలాతో మొదలెడుతుంది అది ఆవిడ కనీసపుపాట ఆపైన, వ్యక్తుల్నిబట్టీ, హోదాల్నిబట్టి ఆపాట పెరుగుతూంటూంది దానికి గరిష్ఠ పరిమితిలేదు అలాగని అడిగిన వాళ్ళంతా అడిగినంతా ఇచ్చేస్తారనుకోవడం ంబబు కాదు ఆమె అడిగిన దాంట్లో సగమైనా ఇవ్వకుండా తప్పించుకు పోయిన వాళ్ళు లేరనేది మటుకు, నూటికి నూరుపాళ్ళూ నిజం ఆమెను తొందరగా మరిచిపోలేక పోవటానికి కారణం ఇదే!

ఆమెను కోర్టువీధిలో చూసిన వాళ్ళంతా చిత్రముగా కథలల్లి, చూడని వాళ్ళకు కూడా చెబుతుంటారు ఆమె, కేశాలు లేని తలమీది ముసుగును సవరించుకొంటూ, నవ్వుతూ ఎదురొచ్చిందంటే ఎంతటివాళ్ళైనా తాము కూడా నవ్వుతూ తమకు వీలైనంత ఇచ్చి తప్పుకుంటారు 'ఒక సామాన్య భిక్షుకురాలికి ఈ అధికారమేమి' టని ఆమె సంగతి తేల్చుకొందామని బయలుదేరిన కొంతమంది కుర్రకారు భంగపడి వచ్చారన్న సంగతి అందరికీ తెలుసు అప్పట్నించి లక్ష్మమ్మకు ఆ వీధిలో అడ్డేలేదు

కానీ, లక్ష్మమ్మకీ కొన్ని నియమాలున్నాయి కోర్టు వీధికి తప్ప మరేవీధికీ వెళ్ళి అడుక్కోదు ఆ ఒక్క కోర్టు వీధిలోనే ఆవిడ కనిపించని సమయం, ఆమె తిరగని ప్రదేశం లేదు. పొగ్గున్నే, హోటల్లో కొస్తున్న వాళ్ళను చూస్తుంటుంది పాతవాళ్ళైతే "ఏంబాబూ కులాసానా? పద, కాఫీ తాగుదాం" అంటుంది కొత్తవాళ్ళయితే, "నిన్నెప్పుడూ చూడ లేదే నాయనా, కొత్తగా వచ్చావా ఈ వూరికి? ఓ అర్ధరూపాయి ఇస్తావా? ఏదో దేముడి సినిమా వచ్చిందట, చూశొస్తాను" అంటుంది కొంతమంది కొత్తవాళ్ళు ఆమెని చూసి చీదరించుకొన్నా, వదలకుండా వెళ్ళి, హోటల్లో వాళ్ళ పక్కనే కూచొని, వాళ్ళు తినే తినుబండారాల వంక చూస్తుంటుంది హోటల్ ప్రొప్రయిటర్ కూడా, చూసీ చూడనట్లు వూరుకొంటాడు ఆ దెబ్బతో, "ఇదేం పీడరా బాబూ!" అనుకొంటూ, దక్షిణ సమర్పించుకొని, ఆమెను వదలించుకొంటారా కొత్తవాళ్ళు

వీలైనప్పుడల్లా కోర్టు లోపలికి వెళ్ళి, అక్కడి వాదుల్నీ, న్యాయవాదుల్నీ కూడా అప్పుడప్పుడు వో చూపు చూస్తుంటుంది ఆమె అడుక్కోవడంలో దీనత్వం ఉండదు అర్థింపు అసలే కనిపించదు ఇచ్చిన అప్పును వడ్డీతోసహా వసూలు చేసుకొనే అధికారం ఉంటుంది ఆమె మాటలలో ఓసారి కేసు జరుగుతున్నపుడు కోర్టు గదిలోకి వెళ్ళి, జడ్జీగారిని ఒక రూపాయడిగి, ఆయనగారు ప్యూన్ చేత ఆమెను గెంటించబోతుంటే, "న్యాయం చెప్పే ప్రభువువి, నన్నిట్లా గెంటించెయ్యడం

# నైవకించిత్కరోమితి

లిటూవచ్చి, లక్ష్మమ్మను లేవదీసి ఓ తోపుతోసింది.

అదేమని మరెవరన్నా చేపినట్లయితే, లక్ష్మమ్మ వాళ్ళతాతముత్తాతల్ని బయటికి తెస్తూ తిట్టేది. వడిబజార్లో ఒవాపరే, వాళ్ళను పట్టుకొని, దులిపి, వాళ్ళ అంతంచూసి మరీ వదిలేది.

కాని ఇప్పుడుమాత్రం ఏం మాట్లాడకుండా బయటికి నడిచింది, గోడకుకొట్టుకొని, తలనుంచి చిందిన రక్తపు బొట్లను తుడుచుకొంటూ.

*　　*　　*

ఒకరోజంతా పస్తున్నందువల్ల కలిగిన నీరసానికి, లక్ష్మమ్మతన గది గోడకు వారగా బల్లిలా అతుక్కుపోయి పడుకొని ఉంది. పక్కింట్లో ఏదో అలజడి.

డాక్టర్ రావడం, రామును పట్నానికి తీసుకెళ్లాలనడం, లీలగా తెలుస్తుంది లక్ష్మమ్మకు. ఆమాట వినగానే పక్కింట్లో ఏడుపులు మిన్నుముట్టాయి. లక్ష్మమ్మనిట్టూర్పు విడిచింది. ఆ నిట్టూర్పులోనుంచి సెగలు సెగలు వెళ్ళాయి.

ఆమె ఆలోచిస్తున్నది. తను పుట్టింది అడవిలో మానులా. తనను 'ఛీఛీ' అన్నవాళ్ళమధ్య నవ్వుతూ తిరిగింది. తన బ్రతుకంతా నీచంగా గడిచిపోయింది. 'పాపం' అన్నవాళ్ళుగాని దయచూపినవాళ్ళుగాని లేకుండాజేసుకొని తనకుతానే సర్వం అనుకొని జీవించింది.

కాని అంతకంటే జీవితముందనీ దారీ తెన్నూ లేని తన జీవితంలో ఒకపిల్లవాడు వెలుగులు చిమ్ము తాడని ఆమె వూహించలేక పోయింది. ఆవెలుగు ఆమెకు అపరిమితమైన ఆనందాన్ని ఎన్నడూ ఎరుగని తృప్తిని ప్రసాదించింది. తన జీవితంలో కడతేరి పోవాలంటే ఆవెలుగును ఆరిపోకుండా నిలుపుకోవాలని ఆమె ఆరాట పడుతున్నది ఆనాడు.

కొడుకుని పట్నంతీసుకొని వెళ్ళి బాగుచేయించుకొ రాలేని రంగయ్యనిస్సహాయత ఆమె మనసులో మెదులుతోంది. అయితే రాము బ్రతకడా?....వీల్లేదు!

తన డబ్బుతనకేనాడూ సుఖం ప్రసాదించలేదు. డబ్బునంతా పంచెలో దాచుకొని, దాన్ని కాలసర్పంలా భావిస్తూ ముట్టుకోలేకపోయింది. నిజమే. అది నిజంగా తనకు కాలసర్పం లాంటిదే! డబ్బులు దొరకని రోజులలో, పస్తులున్నా పడుకొన్నది గని, ఆ సంచీని తాకలేదుతను. కసిరికొడుతుంటే, కాళ్ళావేళ్ళా పడి సంపాదించిన ఆసొమ్ము తనకేవిధంగానూ ఉపయోగపడలేదు తను దానికికాపలాదారు మాత్రమే. తనను, జీవితంలో ప్రేమాభిమానాలకు దూరంజేసి, హాలాహలం చిమ్మిన ఆపాపిష్ఠి డబ్బు, ఇప్పుడువేరొకరి జీవితం బలి తీసుకో బోతున్నది. అలా జరగటానికి ఎంతమాత్రం వీల్లేదు. దీన్ని ఒదిలించుకొని తనను రక్షించుకోవాలి!!

ఆయాసంగా లేచిందిలక్ష్మమ్మ. నన్నగా నిమిరిస్తున్న ఏడుపుకు చేరువగా నడిచింది. రంగయ్యా, కాంతమ్మా, దయ్యంలా నడివచ్చిన లక్ష్మమ్మనుచూశారు. వాళ్ళ మొహాల్లో అసహ్యం స్పష్టంగా కనిపిస్తోంది.

లక్ష్మమ్మ, మెల్లగా కాంతమ్మదగ్గరకువెళ్ళి,రొండిన ఉన్న ఆమె శరీరభాగాన్ని విడదీసి, కాంతమ్మచేతిలో ఉంచింది.

కాంతమ్మ ఆశ్చర్యపోయింది. 'నిజమేనా' అనుకొన్నది. 'దీన్ని ముట్టుకొన్నందుకే తనకొడుకుని ఇంత పరిస్థితికి తెచ్చిన లక్ష్మమ్మ, తనకాడబ్బునంతా మొత్తంగా ఇచ్చేయడమా?!' నమ్మకంలేక, సంచీ విప్పి, వేలకుమ్మరించింది. విలాసంగా ఎగురుతూ ఉన్న నోట్లు, నాట్యం చేస్తున్నట్లు తిరుగుతూ చిల్లరా, సంగీతధ్వనులతో కిందకురికాయి. కాంతమ్మ విస్ఫారిత నేత్రాలతో, మాటలేకుండా కూచుండిపోయింది.

లక్ష్మమ్మ ఆయాసంగా "ఈడబ్బుతో అబ్బాయిని బాగుచేయించండి, కాంతమ్మా!" అన్నది. స్వరం చాలా మెల్లగా వెలువడింది. అలాగే రాముదగ్గరికి వెళ్ళి, నుదుటిమీద గాఢంగా ముద్దుపెట్టి, నిరాశయంగా బయటికి వెళ్ళిపోతున్న లక్ష్మమ్మను, దిగ్భ్రమతో చూస్తుండిపోయారు, కాంతమ్మ, రంగయ్యా.

ఇంటికొచ్చి తృప్తిగా కళ్ళుమూసుకొన్న లక్ష్మమ్మకు ఏవేవో అనుభూతులు కలుగసాగాయి. ఏవేవో దృశ్యాలు కనీకనిపించకుండా కళ్ళలో మెదులుతున్నాయి.

చుట్టూ కటికచీకటి. కానీ ఆమె మనస్సులో ఏదో వెలుగు. ఆవెలుగు ఆమెకు నిర్వికారావస్థలో మురిపిస్తున్నది. పలుకులున్న పెదవులతో, తనెప్పుడూ పారాయణంచేసే భగవద్గీత శ్లోకాల్ని అనుకొంటున్నది.

"నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్. ......"

"భగవంతుడా! ఎందుకు పుట్టించావు? నేనెందుకిలా కట్టెలా బ్రతుకుతున్నాను? నామొహాన ఏం చేయమని రాసి పెట్టావో తెలియటం లేదు. నువ్వు నిర్ణయించునట్లు నడుచుకొం, తప్పితే, నేను చెయ్య గలిగిందేముంది తండ్రీ!" గీతామృతపానం చేసిన లక్ష్మమ్మ బలహీన హృదయం, బంధాలు తెంచుకోవాలని తపన పడుతోంది.

*　　*　　*

పట్నంలో పూర్తిగా కోలుకున్న రామును లక్ష్మమ్మకి చూపించాలని వచ్చిన కాంతమ్మకు, ఖాళీఇల్లు వెక్కిరించింది. ఆమె ఎక్కడికి వెళ్ళిపోయిందో అర్థం కాలేదు కాంతమ్మకి.

"ప్రాణంలాంటి డబ్బునంతీ పోవడంతో, పిచ్చిదానిలాతయారయి, ఎక్కడికో వెళ్ళిపోయింది" అనుకొన్నారు, కొందరు తెలియని వాళ్ళు.

"విచిత్రమైన మనిషి, విచిత్రంగానే మాయమయింది!" అనుకొన్నది కాంతమ్మ నిట్టూరుస్తూ.

కానీ, కాంతమ్మకేం తెలుసు, తామువచ్చిన దారిగుండానే ఒకగంటక్రితం, ఖాళీ రొండినిచూసి ఉవాహకులు మోస్తున్న శవానిర్గానమధ్య, లక్ష్మమ్మ మునిసిపాలిటీ శవాలబండిలో పూచేసుకూ వెళ్ళిపోయిందని!! ●



"అబ్బే, మీ తలమాసి అనవసరం, దాన్ని వాడకుండానే బట్టతల వచ్చేసింది—"